జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం


పులివెందులలో ప్రచారం చేస్తున్న ఎస్వీ సతీష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డిలు


జమ్మలమడుగు : మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి


సింహాద్రిపురం : వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎన్నికల పరిశీలకులు వీరశివారెడ్డి


వేముల : పెద్దజూటూరులో ప్రచారంలో డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి సాంబశివారెడ్డి


వేంపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి.


సీకేదిన్నెలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి


చక్రాయిపేట: పాతసిద్ధావాండ్లపల్లెలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరుతున్న వైఎస్ కొండారెడ్డి


కమలాపురం : పందిళ్లపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి


లింగాల : అవ్వను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

పులివెందుల టౌన్ : జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీరామాహాల్ రోడ్డు, నెహ్రూనగర్, చౌడమ్మవీధి, మారుతిహాల్‌రోడ్డు, సుంకులమ్మ ఆలయం, బొగ్గుడుపల్లె తదితర ప్రాంతాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లి అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి ఓట్లు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కోడిరమణ, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, వార్డు కన్వీనర్ శ్రీరంజన్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంను చేసుకుందామని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దజూటూరు గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డిలతో కలిసి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, స్థానిక సర్పంచు రామలక్షుమ్మ, ఎంపీటీసీలు శివాంజలి, బాబ్జాన్, సర్పంచులు రంగనాథం, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, రామచంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొలుములపల్లి పంచాయతీ పరిధిలోని లింగారెడ్డిపల్లె, కొలుములపల్లి, దౌలతాపురం, పడిగెలపల్లి గ్రామాల్లో మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రె డ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, ఎంపీటీసీలు మునయ్య, నారే నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు నాగముని, వర్దిరెడ్డి సురేంద్రరెడ్డి, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి రమణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : అందరి శ్రేయస్సు కోరే ముఖ్యమంత్రి జగనన్న, ఎంపీ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని కల్లూరుపల్లె, సిద్దావాండ్లపల్లె, కాట్లగంటివారిపల్లెలలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాదవీ బాలకృష్ణ, పాల ఏకిరి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సభాపతి నాయుడు, మండల ఉపా ధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, మాజీ ఎంపీటీసీ రామభద్రప్ప నాయుడు, చలపతినాయుడు, అంజనప్పనాయుడు, ఈశ్వర్, పురుషోత్తం నాయక్ పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దిద్దేకుంట, కడపనాగయ్యపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఇంటికి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పవన్‌చంద్రారెడ్డి, రాజబాబు, రిషికేశవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రహ్లాదరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంగల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అవినీతి లంచాలకు ఆస్కారం లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని అలవలపాడు, రామిరెడ్డిపల్లెలోని ఎస్సీకాలనీలలో వారు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు వైస్ ఎంపీపీ గజ్జల రమణమ్మ, సర్పంచ్ గజ్జల లక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, చిన్ననాగిరెడ్డి, కృష్ణయ్య, లక్ష్మిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని కర్నపాపయ్యపల్లెలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, లింగాల, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షుడు ఏవీ శ్రీనివాసరెడ్డి, రామాంజులరెడ్డి, కడప జిల్లా యూత్ కన్వీనర్ శివకుమార్‌రెడ్డి, గ్రామ నాయకులు నాగేశులరెడ్డి, అమర్నాథరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : వైఎస్సార్ సీపీ పాలనలో మీ ప్రాంత అభివృద్ధికి మీ కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకు ఓటేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని పందిళ్లపల్లెలో వారు సర్పంచ్ ఓబులేసు, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డిలతో కలసి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, స్థానిక నాయకులు శివకుమారెడ్డి, విజేంద్రారెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, కమాల్‌బాషా, జిలానీ బాషా, బషీర్, నజీర్, మండల నాయకులు సాదిక్, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండలంలోని మోరగుడిలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బడిగించల చంద్రమౌళి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగు హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ గౌస్‌లాజం మంగళవారం మైలవరం మండల దొమ్మరనంద్యాల గ్రామంలోని ముస్లింల ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు.

సైనికుల్లా పనిచేయాలి


వీఎన్‌పల్లె : ఇందుకూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇందుకూరు, కొత్తపల్లె గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రెండు గ్రామాల ప్రజలు వారికి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చెపుతున్న మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ రోజారమణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య, మండల పరిశీలకుడు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ రంగజ్యోతి, స్థానిక నాయకులు గోపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకటేసు, ప్రకాష్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మాజీ సింగల్‌విండో అధ్యక్షురాలు శ్రీలత, మహేశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వంశీకృష్ణారెడ్డిలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ పాల్గొన్నారు.

ఛాలెంజ్‌కి సిద్ధం.. ఇప్పుడే రండి

కమలాపురం : మండలంలోని కొండాయపల్లె వైఎస్సార్ సీపీ మయం అయిందని ఇప్పుడు కూడా ఛాలెంజ్ చేస్తున్నామని, నీకు దమ్ము ధైర్యం ఉంటే గ్రామంలోనే తేల్చుకుందామని, ఇప్పుడే రావాలని వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు టీడీపీ నాయకులకు ప్రతి సవాల్ విసిరారు. సోమవారం కొండాయపల్లెలోని కుటుంబాలన్నీ వైఎస్సార్ సీపీలో చేరాయి. దీనికి టీడీపీ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి గ్రామంలోని అన్ని ఇళ్లకు పోదామని, ఎవరికి ఎంత మద్దతు ఉంటుందో తెలుసుకుందామని సవాల్ విసిరారు. దీని స్పందించిన వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతి సవాల్ విసిరారు. కొండాయపల్లె వైఎస్సార్ సీపీ మయం అయిందని ఇప్పుడు కూడా సవాల్ విసురుతున్నామని, నీకు దమ్ము ధైర్యం ఉంటే గ్రామంలోకి రావాలని తేల్చుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు వరప్రసాద్, రఘురాం, సుధాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ, ముస్లింలు అన్నాదమ్ముల్లా జీవించాలి

చెన్నూరు : సమాజంలో హిందూ, ముస్లింలు అన్నాదమ్ముల్లా జీవించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డాక్టర్ల అసోసియేషన్, చమ్మక్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ తరపున ఏర్పాటు చేసిన హిందూ, ముస్లిం ఐక్యత సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చమ్మక్ ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. మండలంలోని ఇమామ్ మౌజాలను ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ కుటుంబానికి అండగా ఉంటాం

సింహాద్రిపురం : మండలంలోని నిడివెల గ్రామానికి చెందిన నరసింహారెడ్డి, సీతమ్మ దంపతుల కుమార్తె నవీన (26) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గత శనివారం బెంగుళూరులో బస్సు ప్రమాదంలో గాయపడి అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందింది. సోమవారం నవీన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడంతో ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు మంగళవారం వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామన్నారు.

వలంటీర్ల రాజీనామాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. వివిధ సచివాలయాలలో పనిచేస్తున్న 49మంది వలంటీర్లు రాజీనామా లేఖను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఇప్పటి వరకు మొత్తం 121 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిసింది.

తొండూరు : మండలంలోని అగడూరు గ్రామానికి చెందిన 13 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మంగళవారం తొండూరు ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీడీఓ విష్ణుప్రసాద్‌కు అగడూరు, గంగాదేవిపల్లె, యాదవవారిపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 13 మంది వలంటీర్లు రాజీనామా పత్రాన్ని అందజేశారు.

వేంపల్లె : మండలంలోని ముతుకూరు, ఇడుపులపాయ 2, కుమ్మరాంపల్లి గ్రామ సచివాలయ పరిధిలో 5 మంది గ్రామ వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సచివాలయ సెక్రటరీలకు అందజేశారు.


ఎర్రగుంట్ల : రాజీనామ పత్రాలను ఎంపీడీఓ జాషువాకు అందిస్తున్న వలంటీర్లు

పెండ్లిమర్రి : మండల పరిధిలోని గొందిపల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని 24 మంది గ్రామ వలంటీర్లు మంగళవారం తమ విధులకు రాజీనామా చేశారు.

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుసిరెడ్డిపల్లె పంచాయతీకి చెందిన వలంటీర్లు మంగళవారం రాజీనామా చేసి రాజీనామా పత్రాలను ఎంపీడీవో శ్రీధర్‌కు అందజేశారు.

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరులో మంగళవారం 50 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ జాషువాకు అందజేశారు.

కమలాపురం : మండలంలో నాలుగు రోజులుగా జరుగుతున్న వలంటీర్ల రాజీనామా పరంపర కొనసాగుతోంది. మంగళవారం 1వ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న 10 మందితో పాటు 3వ వార్డు సచివాలయంలో 8 మంది మొత్తం 18 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఇప్పటికి మొత్తం 35కు చేరింది.

చెన్నూరు : మండలంలోని 37 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంశర్మ తెలిపారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన


కమలాపురంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఎఫ్ఓ

కమలాపురం : వంటింట్లో మహిళలు జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించాలని, గ్యాస్ ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణం 101కు కాల్ చేయాలని ఎస్ఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణ పరిధిలోని పద్మావతి అపార్ట్‌మెంట్‌లో మహిళలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని నగరిగుట్టలో అగ్నిప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఫైర్‌స్టేషన్ ఇన్‌చార్జి రామకృష్ణ ఆధ్వర్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇళ్లలో గ్యాస్ లీకేజ్ అయినప్పుడు భయపడకుండా మంటలను ఏ విధంగా ఆర్పాలని చేసి చూపించారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేశారు. వంట పూర్తి చేసిన తర్వాత రాత్రి సమయాల్లో గ్యాస్ యొక్క రెగ్యులేటర్‌ను స్విచ్‌ఆఫ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది అగ్నిప్రమాదాలు నివారణపై అవగాహన కల్పించారు.

నేడు గండిలో శ్రీరామనవమి వేడుకలు

చక్రాయపేట : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గండి వీరాంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక క్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

ఇరు వర్గాల ఘర్షణ

పులివెందుల: పట్టణంలోని అంబకపల్లె రోడ్డులో ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బైక్, కారు ఢీ కొట్టుకున్న సంఘటనలో ఇరు వర్గాలు దాడులు చేసుకోగా ముగ్గురికి గాయాలయ్యాయి.

గాయపడ్డ వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.